అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 08 అక్టోబర్ 2023 పేజీలు : 04

### జిల్లాలో వంద శాతం జిఇఆర్ నమోదుకు

# కార్యాచరణ ప్రణాళిక చేపడతాం

**-5 నుండి 18 సంవత్సరాల వయసు ఉన్న ప్రతి ఒక్కరిని పాఠశాలలో చేర్పించేలా చర్యలు -అనంత సంకల్పం కింద ప్రత్యేక తరగతుల నిర్వహణ**

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

విజయవాడలోని సిఎం క్యాంపు కార్యాలయం నుండి శనివారం స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, ఆరోగ్యం మరియు స్త్రీ శిశు సంక్షేమం ప్రభుత్వ పథకాలు, ఎస్‌డిజి సూచికలు, బాల్య వివాహాల నిరోధక చర్యలు, పాఠశాల విద్య, స్కిల్ డవలప్‌మెంట్, హౌసింగ్, స్పందన గ్రీవెన్స్, గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియాకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వంద శాతం స్థూల నమోదు నిష్పత్తి నమోదుకు కార్యాచరణ ప్రణాళిక చేపడతామని వివరించారు. 5 నుండి 18 సంవత్సరాల వయసున్న ప్రతి ఒక్కరిని పాఠశాలలో చేర్పించేలా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. జిల్లాలో 4,02,336 మంది విద్యార్థులను సర్వే చేయాల్సి వుండగా 4,02,230 మంది విద్యార్థుల సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. 10వ తరగతి పూర్తి చేసుకుని కాలేజీలో జాయిన్ అయ్యేందుకు 10వ తరగతి ఫెయిల్ కావడం, డ్రాప్ అవుట్, ఇంటర్ ఫెయిల్ కావడం, తదితర 13 రకాల క్యాటగిరిలో 68,403 మంది విద్యార్థులకు బ్లాక్ టిక్స్ వుండగా మైక్రో స్థాయిలో సమీక్షలు నిర్వహించి జిల్లాలో మళ్లి సర్వే చేసి పరిశీలన పూర్తి చేసిన అనంతరం ప్రస్తుతం పోర్టర్‌లో 1,844 మంది విద్యార్థుల సంఖ్యను బ్లాక్ టిక్స్ తగ్గించగలిగామన్నారు. బ్లాక్ టిక్స్‌లో వున్న విద్యార్థులను వాలంటీర్ల ద్వారా సర్వే చేసి గుర్తించే ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నామన్నారు. జిల్లాలో జిఇఆర్ నమోదు వంద శాతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. బాలికల డ్రాప్‌అవుట్ తగ్గించి వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. విద్యార్థులు ఎందుకు ఫెయిల్ అవుతున్నారని అనేది పాఠశాల వారిగా డేటా తెప్పించుకుని పాస్ అయ్యేలా ప్రత్యేక యాక్షన్ ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో వాలంటీర్ల ద్వారా సర్వే చేసి కన్సిస్టెంట్ రిథమ్స్ యాప్, చైల్డ్ ఇన్ఫో పోర్టల్‌లో విద్యార్థుల డేటా నమోదు చేయడం జరుగుతుందన్నారు.

**అనంత సంకల్పం కింద ప్రత్యేక తరగతుల నిర్వహణ**

అనంత సంకల్పం కార్యక్రమం కింద ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం కింద పరీక్షలకు వంద రోజుల ముందు నుండి ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన పాఠాలపై అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు విస్తృత స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో సిపిఒ ప్రశాంత్‌కుమార్, నగరపాలక కమీషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్‌బాషా,



ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డిఇఒ నాగరాజు, డిఎల్‌డిఒ ఓబులమ్మ, డిఐఒ యుగంధర్, ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఒ వెంకటరమణనాయక్, డిఇఒ కార్యాలయం ఎపిఒ నాగరాజు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కళ్యాణి, కంబదూరు ఎంఇఒ మదన్‌మోహన్, స్పందన తహశీల్దార్ వాణిశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉనికి పోతోందని...

# ఊపిరి పోయాలని..!

**- చవ్వా చొరవతో జేసీడీఆర్ జోష్ నింపే ప్రయత్నం**



ఆర్యవైశ్యులతో సమావేశమైన జేసీ దివాకర్‌రెడ్డి

**యాడికి(తాడిపత్రి),అక్టోబరు7, ప్రభాతవార్త:**

ఒకప్పుడు యాడికి మండలం రాజకీయంగా జేసీ కుటుంబానికి పెట్టనికోటలా ఉండేది. క్రమంగా ఆ కోటకు బీటలువారి గత సాధారణ ఎన్నికల్లో వీరి ప్రత్యర్థులు 2 వేలకు పైగా ఆధిక్యత సాధించేలా పరిస్థితులు తారుమారయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పరిస్థితి మరింత దిగజారింది. మండల స్థాయిలో దిశానిర్దేశం చేసే నాయకుడు లేకపోవడం, యాడికి సెక్టార్‌లో వారికి మద్దతుగా నిలబడి నడిపించే నాయకుడు లేకపోవడం, రాయలచెరువు సెక్టార్‌లో ఓ సామాజిక వర్గానికి చెందిన నాయకులదే ఆధిపత్యం కావడంతో సామాన్య జనాలే గాక, కార్యకర్తలు కూడా క్రమంగా దూరమవుతూ వస్తున్నారు. యాడికిలో తమ ఉనికిని నిలబెట్టు కోవడానికి నడుం బిగించిన జేసీ సోదరులు తమకు నమ్మినబంటు అయిన చవ్వా గోపాల్‌రెడ్డికి మండల వ్యాప్త పగ్గాలు అప్పచెప్పే యోచనను అమలు పరుస్తున్నారని కొందరు ఆ పార్టీ నాయకులే అభిప్రాయ పడుతున్నారు. అంతేగాక మొన్న చవ్వాగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'బాబుకు తోడుగా' కార్యక్రమానికి ఆరోగ్యం సహకరించకపోయినా ప్రత్యేక ఆహ్వానితులుగా జేసీ దివాకర్‌రెడ్డి హాజరవడం, అనంతరం చవ్వా ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘ పెద్దలను, ముస్లిం మతపెద్దలను ప్రత్యేకంగా కలవడం, గ్రామాల్లో పూర్వం తనకు స్వచ్ఛందంగా మద్దతుగా నిలిచిన ఆత్మీయులను కలవడం వంటి చర్యలు మండల వ్యాప్త చర్చకు దారి తీశాయి. ఉనికిని కోల్పోతున్న తరుణంలో జేసీ రంగప్రవేశం వారి వర్గానికి, తెదేపాకు ఊపిరి పోసేలా ఉందని పలువురు అభివర్ణిస్తున్నారు. 30 ఏళ్ల రాజకీయ జీవితంలో తనకంటూ ప్రత్యేక వర్గాన్ని సృష్టించుకున్న జేసీ దివాకర్‌రెడ్డి ఆ తరం నాయకులను కలసి తమ బలాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. అందులో భాగంగానే జేసీ ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా లక్ష్మణ్‌ను, నాగశేఖర్, మధురాజు తదితర బీసీ, ఎస్సీ నేతలను ప్రోత్సహిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. మరో వైపు ఇటీవల చంద్రబాబు అరెస్టుకు నిరసనగా యాడికిలో నిర్వహించిన సభలో జేసీ ప్రభాకర్‌రెడ్డి..ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తన నమ్మినబంటు గండికోట లక్ష్మణ్‌ను మండల నాయకునిగా అభివర్ణించడం, నగరూరులో పంచాయతీ వార్డు సభ్యునిగా పోటీ నిలబెట్టలేని తెదేపా నాయకులను సభాముఖంగా నిందించడం పట్ల ఓ వర్గం నాయకులు అసహనం వ్యక్తం చేస్తుండటం గమనార్హం.



జేసీకి ముస్లిం సోదరుల ఆత్మీయ సత్కారం

# రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన జగన్మోహన్‌రెడ్డి

**- రాబోయేది చంద్రన్న కాంతుల పాలన - చీకటి రోజులు మాయమై చంద్రన్న కాంతులు వెదజల్లే రాజ్యం రాబోతుంది**
**- చంద్రబాబునాయుడును బేషరతుగా విడుదల చేయాలి - కాంతితో క్రాంతి క్రొవ్వొతుల ర్యాలీలో పెరుమాళ్ళ పెరుమాళ్ళ జీవానందరెడ్డి**



కాంతితో క్రాంతి క్రొవ్వొత్తుల ర్యాలీలో పెరుమాళ్ళ జీవానందరెడ్డి

**పామిడి, అక్టోబర్ 07 ప్రభాతవార్త**

నియంత పాలనను కొనసాగిస్తూ రాష్ట్రాన్ని అందకాంలోకి నెట్టిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని రాబోయేది చీకటి రోజులు మాయమై కాంతులు వెదజల్లే చంద్రన్న రాజ్యం రాజ్యమేనని టిడిపి సీనియర్ నేత, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి పేర్కొన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ ఆయన భార్య భువనేశ్వరి, కుమారుడు నారా లోకేష్, కోడలు నారా బ్రాహ్మణి పిలుపు మేరకు కాంతితో క్రాంతి పేరుతో శనివారం రాత్రి క్రొవ్వొత్తు వెలుగులో పార్టీ శ్రేణులతో కలిసి పెరుమాళ్ళ జీవానందరెడ్డి పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పిస్తూ నిరసన చేపట్టారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి.. నారా చంద్రబాబునాయుడు వెంటనే బేషరతుగా విడుదల చేయాలంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈమేరకు పెరుమాళ్ళ జీవానందరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడుపై జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తప్పుడు కేసులు నమోదు చేయటం సిగ్గుచేటని మండిపడ్డారు. 45 ఏళ్ళ రాజకీయ ప్రస్థానంలో నీతికి నిజాయితికీ నిలువెత్తు రూపమైన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు



విలేఖరులతో మాట్లాడుతున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి

మిగతా 2లో..


# న్యాయం...సత్యంకు...సంకెళ్ళు : కాలవ



ర్యాలిలో మాజీ మంత్రి కాలవ

**రాయదుర్గం అక్టోబరు 7 ప్రభాతవార్త**

జగన్ గుప్పెట్లో నలుగుతున్న న్యాయం సత్యానికి సంకెళ్ళు పడ్డాయని మాజీ మంత్రి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసుల ఆరోపణలు గుప్పించారు. శనివార ం రాయదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహంవద్ద రెడ్డి, లింగాయతుల సామాజిక వర్గం మేము సైతం బాబు కోసం తెదేపా కార్యాలయం నుండి ర్యాలీ నిర్వంచి అనంతరం చేపట్టిన రిలేదీక్షలో కాలవ పాల్గొని ప్రసంగించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కరుడుగట్టిన ఆర్థిక నేరస్తుడైన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన అధికార బలంతో వ్యస్థలను ప్రభావితంచేస్తూ పదేళ్ళుగా కోర్టులను బురిడీ కొట్టిస్తూ వాయిదాల వాయదాల నుంచి తప్పించుకు తిరుగుతున్నాడని కాలవ తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులతో చంద్రబాబునాయుడు ను వేదిస్తుండటాన్ని నేడు అన్ని సామాజిక వర్గాలు దేశ, విదేశాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్నారని, చంద్రబాబు ను అన్యాయంగా జైల్లో పెట్టిన జగన్‌కు తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని కాలవ ధ్వజమెత్తారు. బాబాయి హత్య కేసులో ముద్దాయిలను జగన్ కాపాడుతున్నారని, 43 వేల కోట్ల ప్రజాధనాన్ని దోపిడీ చేసిన కేసుల్లో చార్జి షీట్లు దాఖాలైనా దర్జాగా తిరుగుతున్నారని అంతే కాకుండా వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ని ఎవరు రక్షిస్తున్నారో ప్రజాస్వామిక వాదులు ఇప్పటికైనా గ్రహించాలన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టై 27 రోజులు గడుస్తున్నా ఇంతవరకు సిఐడి పక్షాన ఎటువంటి ఆధారాలు కోర్టుకు సమర్పించక పోవడం విడ్డూరంగా ఉందని కాలవ ఎద్దేవ చేశారు. తెదేపా కు వచ్చిన రూ. 27 కోట్ల విరాళాలపై విచారణ చేయాలని చెట్టుకింద ప్లీడరు పొన్నవోలు సుధాకర్‌రెడ్డి చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. పార్టీకి వచ్చిన విరాళాల లెక్కల వివరాలు ఆదాయపన్ను శాఖాధికారులు ఎన్నికల సంఘానికి ఎప్పుడో అందించారని అది గ్రహించని లాయరు లేని తప్పులను ఎత్తి చూపుతూ నిజాన్ని పాతాళానికి తొక్కుతున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి త్వరలోనే నూకలు చెల్లుతాయని కాలవ విమర్శించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి ప్రజలు, ఓటర్లు సిద్దంగా ఉన్నారని ఇది జగన్‌రెడి గ్రహించి మసులుకుంటే అందరికి మంచిదని కాలవ హితువు పలికారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు యు.హనుమంతరెడ్డి, బలరామరెడ్డి, లలెప్ప, మాజీ జెడ్పీటీసీ విజయకుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జులు పి.మోహన్‌రెడ్డి, కేశవరెడ్డి, మరియప్ప, శరభనగౌడ్, వీరేష్, పాటిల్ యువరాజ్, సర్పంచి రాజశేఖర్‌రెడ్డి, అంగడి రాజశేఖర్, ఎల్.బి.నగర్ వెంకటేశులు, పెద్దమడి వెంకటరెడ్డి, అశోఖ గౌడ్, వన్నారెడ్డి, రమేష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మొండి మల్లికిర్జున, పాల్గొన్నారు.



ర్యాలీ అనంతరం మాట్లాడుతున్న కాలవ

## అంధకారంలో ఉన్న రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే ఈ పోరాటం



కాంతితో క్రాంతి కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో**

గత 25 రోజులుగా తెలుగుదేశం పార్టీ చేస్తున్న ఈ రోపాటం కేవలం చంద్రబాబుకోసం మాత్రమే కాదని రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి అని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. టిడిపి అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు అనంతపురం నగరంలోని తన నివాసంలో కాంతితో క్రాంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాలకు చెందిన టిడిపి శ్రేణులతో కలిసి ఆయన కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. మరోవైపు వ్యక్తిగత పని నిమిత్తం హైదరాబాద్ వెళ్లిన మాజీ మంత్రి పరిటాల సునీత అక్కడే తమ కుటుంబ సభ్యులతో కలిసి కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన తెలియజేశారు. సాయంత్రం ఏడు గంటల సమయంలో విద్యుత్ దీపాలు అన్ని ఆర్పి కొవ్వొత్తులు సెల్ ఫోన్ల లైట్లు వెలుగులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబుకు అనుకూలంగా సైకో పోవాలంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. గత 25 రోజులుగా అన్ని వర్గాల వారు చంద్రబాబుకు మద్దతుగా పోరాటం సాగిస్తున్నారు.

# కుట్ర రాజకీయాలను తిప్పికొడదాం

**- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**



జగనే ఎందుకు సీఎం కావాలంటూ బ్రౌచర్లు సూచిస్తున్న అనంత

**అనంతపురం సిటీ, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న కుట్ర రాజకీయాలను తిప్పికొట్టి మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎంగా చేసుకుందామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో శనివారం జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన క్లస్టర్–3, 5 పరిధిలోని ప్రజా ప్రతినిధులు సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులకు ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడుతూ.. మనమంతా ప్రజా సేవకులమని ప్రజలకు సేవ చేయడమే పార్టీ లక్ష్యమని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో ఆచరణలో చూపించారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా అర్హత ప్రామాణికంగా గడప వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. పేదల హృదయాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుస్థిర స్థానం సంపాదించుకుని వైఎస్ఆర్‌సిపి తిరుగులేని పార్టీగా అవతరించిందన్నారు. గత పాలకుల హయాంలో ఉన్న బడ్జెట్ నేడు కూడా ఉందని నేడు బడ్జెట్‌లోని

మిగతా 2లో..

## ఈస్ట్ కోడిపల్లి గ్రామంలో 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రానికి భూమిపూజ



భూమిపూజ నిర్వహిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం ఈస్ట్ కోడిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి.విద్యుత్ ఉపకేంద్రంకు రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ శనివారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసిన ఘనుడు వైఎస్ జగన్

**- మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**



మాట్లాడుతున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

ప్రజాస్వామ్యంలో ప్రజలను మోసం చేసిన ఘనుడు భారతదేశ రాజకీయ చరిత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆరోపించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం పట్టణంలోని

మిగతా 2లో..

# రసాయనాలు వద్దు..ప్రకృతి వ్యవసాయం ముద్దు

**-5 దేశాల ప్రతినిధులు సందర్శన -టేకులోడు, దేమకేతేపల్లి పంచాయతీ పొలాల్లో పరిశీలించిన విదేశీ వ్యవసాయ శాస్త్రవేత్తలు**



పంట పొలాలను పరిశీలిస్తున్న వివిధ దేశాల శాస్త్రవేత్తలు

**చిలమత్తూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

దేశంలో పంటల సాగులో రసాయన ఎరువులు, మందుల వాడకం మాని ప్రకృతి వ్యవసాయ సాగు బాటే ముద్దు అని ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటీవ్ వైస్‌చైర్మన్ మాజీ ఐఎఎస్ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సేంద్రీయ ప్రకృతి వ్యవసాయ సాగు భారత్‌లో ఎలా

మిగతా 2లో..

# నీటి పంపకాలలో నష్టపోతున్న అనంతపురం జిల్లా

**- కాంగ్రెస్ పార్టీ మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**అనంతపురం క్లాక్‌టవర్,అక్టోబర్ 7,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకించి నిరంతరం కరువుతో భాదపడే అనంతపురం జిల్లాకు ఈ రోజు ఒక తీవ్రమైన అన్యాయం జరిగిపోయే పరిస్థితులు మన ముందుకు వచ్చాయి. ఇప్పటికే అప్రబద్ధ జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి మనకు రావాల్సిన నీళ్లు రాకుండా ఉండే విధంగా భారతీయ జనతా పార్టీ చేసే ప్రయత్నం వలన ఈ రోజున 16 టిఎంసిలు కేటాయింపులు జరిగే విధంగాహెచ్ఎల్‌సికి తుంగభద్ర

మిగతా 2లో..

02ATP27_02ATP27.qxd 07-10-2023 PM 11:25 Page 1



## ఈ క్రాప్ బుక్‌చేసుకొన్న ప్రతి ఒక్కరు ఈకేవైసి చేపించుకోవాలి - ఏఓ సరిత

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 07 ప్రభాతవార్త,**

ఈ క్రాప్ బుక్‌చేసుకొన్న ప్రతి ఒక్కరు ఈకేవైసి చేపించుకోవాలని అగ్రికల్చర్ అఫిసర్ సరిత పత్రికా ప్రకటనలో తెలిపారు.మండలంలో 8229 మంది రైతులు పంట నమోదు చేసుకోగా అందులో 3192 మంది మాత్రమే ఈకేవైసి చేపించుకొన్నారని మిగిలిన 5037 మంది రైతులు ఇంకా ఈకేవైసి చేపించుకోలేదని ఈ నెల 8తేదితో ఈకేవైసి గడువు ముగుస్తుందని అన్నారు ఈకేవైసి చేపించుకోకపోతే ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు వర్తించవని అన్నారు.ప్రతి ఒక్కరూ ఈకేవైసి తప్పక చేపించుకోవాలని లెలిపారు.

## పిల్లలపల్లి పాఠశాలలో వన్య ప్రాణుల వారోత్సవం


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 07 ప్రభాతవార్త,**

మండలంలోని పిల్లలపల్లి పాఠశాలలో వన్యప్రాణుల వారోత్సవాలలో భాగంగా విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన ఫారెస్ట్ అధికారులు వారికి భహుమతులు అందించారు.అనంతరం వన్యప్రాణులను ప్రతిఒక్కరూ కాపాడుకోవాలని వాటి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా అడవులు ప్రజలు నరకివేయకుండా ప్రకృతిని కాపాడుకోవాలని చూచించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు సుబ్రమణ్యం,ప్రదానోపాద్యాయుడు తదితరులు పాల్గోన్నారు.

## సంతే కొండాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 07 ప్రభాతవార్త,**


కంటి అద్దాలు అందిస్తున్న ఎంపిపి

మండంలోని సంతే కొండాపురంలో జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ మల్లేల వనిత అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వ వైద్యం మరింత చేరువ కావాలన్న ఉద్దేశంతో వైసీపి ప్రభుత్వం గ్రామంలో వాలెంటీరు,ఎన్‌యంలు, సచివాల సిబ్బందిద్వారా ప్రతిఇంటికి తిరిగి కుటుంభంలోని సభ్యుల అరోగ్య పరిస్థితిని గుర్తించి వారికి తగినవైధ ్యం అందించాలన్న సంకల్పంతోచేపట్టిన కార్యక్రమం కు అనూహ ్యస్పందన లబించిందన్నారు అనంతరం డాక్టర్ రాజేష్‌కుమార్ వైద్యం అందించారు జగనన్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి అద్దాలు మంజూరైన కంటి అద్దాలను కన్వినర్ బసవరాజు, తహశీల్దార్ బాలకిషన్,ఎంపిడీఓ దాసానాయక్,యంఈఓ ఓబుళపతి, అయ్యన్న, పాలబండ్ల చంద్రశేకర్,తదితరులు వృధ్దులకు కంటి అద్దాలు అందించారు.

## టీడీపీ మండల కన్వీనర్ గోళ్ల వెంకటేషులు ఇంటిలో పోలీసుల సోదాలు

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

మండలంలోని గోళ్ల గ్రామంలో టీడీపీ మండల క న్వీనర్ గోళ్ల వెంకటేషులు ఇంటిలో సీఐతోపాటు ఎస్‌ఐలతో కలిసి సోదాలు నిర్వహించారు. ఫ్యాక్షన్ గ్రామం కావడంతో ఎస్పీ ఆదేశాల మేరకు ఇంటిలో సోదాలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఇలాంటి సోదాలు నిర్వహజంచడం ముందస్తు ఎన్నికల్లో భాగమేనా అని ప్రజలు అనుకుంటున్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు పులమతి విద్యార్థులు ఎంపిక


ప్రతిభ చూపిన విద్యార్థులు

**లేపాక్షి, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

మండలంలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుబ్బారావు తెలిపారు. మూడు రోజుల పాటు వైఎస్ఆర్ కడప జిల్లా మైదుకూరులో జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు అండర్-17 విభాగంలో పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వెంకటేష్, మానసలు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు, పిడి రామాంజినేయులు తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్యానికి రక్ష

### -వైకాపా నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి

**లేపాక్షి, అక్టోబర్ 7 ప్రభాతవార్త**


జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు వేణురెడ్డి

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి రక్ష అని వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కోడిపల్లి గ్రామంలో సర్పంచు మంజునాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ సచివాలయం వాలంటీరు ్ల, ఆశావర్కర్లు, హెల్త్ కార్యదర్శులు ఇంటింటిని సందర్శించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార ్యక్రమం గురించి అవగాహన కల్పించాలన్నారు. గర్భవతులు, బాలింతలకు వున్న అనారోగ్య సమస్యలు, దీర్ఘకాలిక సమస్యలు, వ్యాధులు, ఆరోగ్యశ్రీ కంటి వెలుగు పథకాల గురించి తెలియచేయాలన్నారు. అనంతరం సామూహిక సీమంతాల కార్యక్రమంలో ఆయన పాల్గొని గర ్భవతులకు చీర, పసుపు కుంకుమ అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రమేష్‌రెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి జెకె ప్రభాకర్‌స్వామి, సచివాలయం కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరామప్ప, శంకర్‌రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రుద్రప్ప, నరసింహప్ప, లక్ష్మినారాయణ, ఆదినారాయణరెడ్డి, చంద్ర, రామిరెడ్డి, ఎంపిడిఒ నరసింహనాయుడు, స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, డాక్టర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


సామూహిక శ్రీమంతం నిర్వహిస్తున్న దృశ్యం

## వైసిపి పాలనలోనే అభివృద్ధి

### - మున్సిపల్‌కౌన్సిలర్ శివ

**హిందూపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**


పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్ శివకుమార్

హిందూపురం పురపాలక సంఘంలో వైసిపి పాలనలోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆ పార్టీ సీనియన్ కౌన్సిలర్ శివకుమార్ పేర్కొన్నారు. శనివారం తాను ప్రాతినిథ్యం వహిస్తున్న 33వ వార్డులో మార్కండేయనగర్‌లో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతకు ప్రధాన్యత ఇవ్వాలని ఇంజనీర్లను కోరారు. వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికవేణు ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం ఇతర అభివృద్ధి కార ్యక్రమాలు పుంజుకున్నాయని హర్షం వ్యక్త ం చేశారు.

## వైభవంగా ప్రాకారోత్సవం

**హిందూపురం టౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త**



పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వెలసిన శ్రీపేట వేంకటరమణస్వామి ఆలయంలో శనివారం ప్రాకారోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం ప్రత్యేక అలంకరణతో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటరమణస్వామిని పల్లకిలో వుంచి ఆలయం చుట్టూ ప్రకారోత్సవాన్ని చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ నరసింహమూర్తి, రథోత్సవ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబు త్వరగా విడుదల కావాలని రుద్రాభిషేకం

**హిందూపురం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**


పూజలు నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైలు నుండి త్వరగా విడుదల కావాలని శనివారం హిందూపురం పట్టణంలోని మెయిన్‌రోడ్డులో వాల్మీకి సేవల రాష్ట్ర అధ్యక్షులు అంబికా లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దీక్షా శిబిరంలో శివలింగ ప్రతిమ ఏర్పాటు చేసి రుద్రాభిషేకం నిర్వహించారు. చంద్రబాబు త్వరగా జైలు నుండి విడుదల కావాలని శివునికి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ స్కిల్ డవలప్‌మెంట్‌లో చంద్రబాబునాయుడు ఎలాంటి అక్రమాలు చేయకపోయినా వైసిపి ప్రభుత్వం రాజకీయ కక్షతో చంద్రబాబును స్కిల్ డవలప్‌మెంట్ కేసులో ఇరికించిందని అయితే చంద్రబాబు అవినీతి చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు రుజువు చేయలేదన్నారు. చంద్రబాబు త్వరగా జైలు నుండి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డిఇ రమేష్, కొల్లకుంట అంజనప్ప, శివశంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేణురెడ్డిని కలిసిన టైలర్ అసోసియేషన్ సభ్యులు

**హిందూపురం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**


వేణురెడ్డితో టైలర్ అసోసియేషన్ సభ్యులు

హిందూపురం వైసిపి నాయకులు వేణురెడ్డిని శనివారం ఆ పార్టీ కార్యాలయంలో హిందూపురం పట్టణ టైలర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టైలర్లు వారి సమస్యలను వివరించగా సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని వేణురెడ్డి హామి ఇచ్చారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నుండి వైసిపిలోకి దాదాపు 20 మంది చేరారు. ఈ కార ్యక్రమంలో కౌన్సిలర్ ఆసిఫ్, టౌన్ ఏ బ్లాక్ కన్వీనర్ సాదిక్, టైలర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయమే మాకు నివాసం

### -ఉన్న గుడిసెలు పీకేశారు..ఇంకెక్కడ తలదాచుకోవాలి

### -ఇంటి స్థలాలు చూపే వరకు ఇక్కడే ఉంటాం


**చిలమత్తూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త**


కార్యాలయం ముందుస్నానం చేస్తున్న దృశ్యం

ఇళ్లు లేని పేదలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటే ఆ గుడిసెలను నిర్దాక్షిణ్యంగా తొలగించారని ఆ కారణంగా నిలువ నీడ కోల్పోయారని కావునా పేదలు తహశీల్దార్ కార్యాలయాన్నే తమ ఇంటిగా బావిస్తూ ఇక్కడే వుంటామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ ్యక్షులు ఫిరంగ్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం పేదలతో కలిసి బహిరంగంగా స్నానం చేసి నిరసన తెలిపారు. రాత్రి కూడా తహశీల్దార్ కార్యాలయం ముందే నిద్రించారు. తమ సమస్య పరిష్కారమయ్యే వరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ దీపాలు వెలిగిస్తూ టీడీపీ నాయకుల నిరసన

**కంబదూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ కళ్యాణదుర్గం టీడీపీ ఇన్‌చార్జ్ ఉమమహేశ్వర్ నాయుడు ఈదేశాల మేరకు కంబదూరు మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు కాంతితో క్రాంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.టిడిపి నాయకులు కొందరు తమ నివాసంలో విద్యుత్ దీపాలను ఆర్పేసి దీపాలను వెలిగించారు.


దీపాలు వెలిగిస్తూన్న దృశ్యం

## బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటంలో మేము సైతం....

### - మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ - 25వ రోజుకు చేరిన రిలే నిరాహారధీక్షలు

### - రజక శ్రేణులు తమవంతు నిరసనగా జగన్‌రెడ్డి ఫ్లెక్సీపై చాకిరేవు కార్యక్రమం

### - రాత్రి వాడవాడలో " కాంతిలో క్రాంతి " కార్యక్రమం విజయవంతం


ఓ నియంతపై పోరాటంలో బాబుకు అండగా మేము సైతం అన్న రిలే నిరాహారధీక్షలు,

**గుంతకల్లు, అక్టోబర్ 07 ప్రభాతవార్త**

టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజాసంక్షేమం ప్రధాన లక్ష్యంగా యువతకు ఉపాధిగా నిరుద్యోగ సమస్యల పరిష్కారంలో భాగంగా బాబుకు స్కిల్ మాత్రమే తెలుసని, ఉద్యోగ,ఉపాధి,రాజ్యాధికారం ఎలా చేపట్టాలో తెలియని జగన్‌రెడ్డి ప్రజలను " ఒక్క అవకాశం " అంటూ మోసపూరిత వాగ్ధానాలతో మభ్యపెట్టి ప్రస్తుతం రాజకీయంగా నియంత పాలన దిశగా పోలీసులను అడ్డుపెట్టుకుని జ"గన్" కిల్ మాత్రమే తెలుసన్న రీతిలో పాలన సాగిస్తున్న తీరు హేయంగా ఉందని మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ ఉద్ఘాటించారు. టిడిపి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శనివారం గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో తమ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఓ నియంతపై పోరాటంలో మేము సైతం అన్న నినాదంతో మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ పర్యవేక్షణలో శాంతియుతంగా చేపట్టిన రిలే నిరాహారధీక్షలు 25వ రోజుకు చేరుకోగా సదరు రిలే ధీక్షలలో రజక సంఘం శ్రేణులు పాల్గొన్నారు. వారికి మాజీ ఎమ్మెల్యేతో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడు యాదవ్,బండారు ఆనంద్ తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నేతృత్వంలో సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగి సంక్షేమంతో కూడిన విధ్యావంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఓ ఆదర్శనీయుడుగా మన్ననలను పొందిన తీరులో ప్రస్తుత వైకాపాప్రభుత్వ ముఖ్యమంత్రి జ"గన్" రెడ్డి ఓ సైకో తీరులో చంద్రన్న పట్ల కక్ష్య సాధింపు చర్యలతో ఆధారాల లేమిగా అక్రమ కేసులతో జైలుకు పంపిన తీరు హేయంగా ఉందన్నారు. గత నాలుగున్నర యేళ్లగా ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజ్యాధికారంలో కక్ష్యతో కూడిన ఓ నియంత పాలనగా దొంగ దొరగా జీవనం సాగిస్తుండటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. ఈక్రమంలోనే ధీక్షాపరులు వారి రజక జీవనభృతిగా ఉన్న వృత్తిలో భాగంగా ఇస్త్రీ బండి ఏర్పాటుతో జగన్‌రెడ్డిచిత్రం గల ఫ్లెక్సీ పై బట్టలను ఉతుకుతూ చాకిరేవు తీరుగా వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహణతో ఐకమత్యంగా బాబుకు అండగా ఉంటూ ఓటు బ్యాంకుతో తెదేపాను గెలిపించి జగన్‌కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సాయంత్రం పార్టీ శ్రేణులు ధీక్షాపరులకు కొబ్బరిబొండాంలను అందించి ధీక్షలను విరమింపచేశారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం ముస్లీమ్ మైనార్టీ శ్రేణులు సంయుక ్తంగా పట్టణంలోని హాజరత్ మస్తాన్‌వలి దర్గాలోను, పోర్టర్‌లైన్ ప్రాంతంలో గల హాజరత్ గులాంషా ఖాద్రీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలతో భక్తిని చాటుతూ చంద్రబాబును నిర్దోషిగా బయటకు రావాలంటూ మరోమారు ముఖ్యమంత్రిగా ప్రజాసేవ చేయాలని కోరుతూ ఆయా దర్గాలలో శ్రీస్వామివార్లకు ఛాదర్‌ను సమర్పించుకుని వేడుకున్నారు. తదుపరి రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు " కాంతితో క్రాంతి " కార్యక్రమంను విజయవంతం చేస్తూ మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్,వెంకటశివుడుయాదవ్, బండారు ఆనంద్‌లు వేర్వేరుగా తమ బృందాలతో కార్యక్రమంచేపట్టారు. అలాగేపట్టణంలోని వాడ వాడలో పార్టీఇన్‌చార్జ్‌శ్రేణులు, పార్టీ అభిమానులు తమ వంతుగా ప్రతి ఇంటా క్రొవ్వొత్తుల, టార్చ్‌లైట్ల,సెల్‌ఫోన్ లైట్ల వెలుగులతో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ బాబుకు తోడు మేము న్నామంటూ నినాదాలతో వైకాపా ప్రభుత్వంకు వ్యతిరేకంగా సైకో పోవాలి... సైకిల్ రావాలి... అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

## 46500 రూపాయలు విలువ గల మందును పట్టుకున్న సెబ్ అధికారులు

**బెలుగుప్ప, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గంగవరం గ్రామం వల్ల పెట్రోల్ బంక్ వద్ద ఇండికా విజిట్ కార్డు సెబ్ అధికారులు అనంతపురం సిఐ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎస్ఐ కృష్ణనాయక్ కారును పట్టుకున్నారు. ఆ కారులో 46,500 రూపాయలు విలువ చేసే హైవార్డ్స్, విస్కీ, టెట్రా పాకెట్లు ఉన్నాయని తెలియగా వెంటనే ఆ కారులో ఉన్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఒకరు పరారీలో ఉన్నారని, త్వరలో పట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెబ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

**బెలుగుప్ప, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

మండలపరిధిలో విరుపాపల్లిగ్రామానికిచెందిన హరిజన వన్నూరుస్వామిపై ఆ గ్రామానికి చెందిన బోయ వీరాంజి, బోయ రామాంజి, వడ్డే రాధ ముగ్గురు ఆటో నడుపుతున్న వన్నూరుస్వామిని దౌర్జన్యంగా బయటికి ఈడ్చుకుని వచ్చి గ్రామానికి చివర బస్టాండ్‌లో కొట్టారు. కులం పేరుతో దూషించి, మాకే ఎదురు తిరుగుతావా అని కాళ్లతో తన్ని దుర్భాషలాడారు. దెబ్బలు తిన్న వన్నూరుస్వామి కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలోచికిత్సలు పొందుతూ మెరుగైన వైద్యం కోసం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణయ్య వారి ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## కాలువలు శుభ్రం చేసిన స్వచ్ఛభారత్ కార్మికులు

**బెలుగుప్ప, అక్టోబర్ 7 ప్రభాతవార్త**


డ్రైనేజీలను శుభ్రం చేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు,

మండల కేంద్రంలో పీర్ల చావిడి, శివాలయ దేవాలయం, ఎస్సీ కాలనీల్లో స్వచ్ఛభారత్ కార్మికులు డ్రైనేజీ కాలువలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ.. బెలుగుప్ప గ్రామంలో అన్ని చోట్ల డ్రైనేజీ కాలువలను శుభ్రం చేసి జ్వరాలు రాకుండా అరికడతామని త్వరలో బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ కూడా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సాలీబాయి, స్వచ్ఛ కార్మికుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుట్ర రాజకీయాలను తిప్పికొడదాం

**మొదటిపేజి తరువాయి...** ప్రతి రూపాయి నేరుగా ప్రజలకే చేరుతోందని, గత టీడీపీ పాలనలో బడ్జెట్ అంతా టీడీపీ నేతల ఖజానాలోకే చేరిందని విమర్శించారు. చంద్రబాబునాయుడు అవినీతి చేశాడు కాబట్టే ఆధారాలు బయట పడటంతో జైలుకు వెళ్లారన్నారు. అయితే తమ అవినీతిని కప్పిపుచ్చుకుని తమ అనుకూల మీడియా ద్వారా ప్రజల్లోకి విషబీజాలు నాటేలా ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీల కుట్రలను ఐక్యంగా కలిసి పని చేసి తిప్పి కొడదామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలన్న కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలతోపాటు పార్టీ నేతలు సర్పంచులు, కార్పోరేటర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేసిన ఘనుడు వైఎస్ జగన్

**మొదటిపేజి తరువాయి...** మున్సిపల్ కార్యాలయం వద్ద గిరిజన సంఘం నాయకులు నిరసన కార్యక్రమం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని ప్రతిపక్ష పార్టీ నాయకులను టార్గెట్ చేస్తూ ప్రజల గొంతుకులను నొక్కేయాలని చూస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు ఏ తప్పూ చేయలేదని ప్రజలు మనస్పూర్తిగా నమ్ముతున్నారని తెలిపారు. నాలుగున్నర సంవత్సరాలుగ అన్ని వర్గాలను మోసం చేసిన సైకో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపి పైశాచిక ఆనందం పొందుతున్నారని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి తథ్యమని భావించిన వైకాపా అడ్డదారుల్లో అధికారం చేజిక్కించుకోవాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్రంలో అరాచకాలను సృష్టిస్తూ టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తూ దొంగ ఓ ట్లను నమోదు చేస్తున్నారని సంపాదించిన దానిలో 10 శాతం ఖర్చు చేసి ఎన్నికల్లో లబ్ది పొంది అధికారం చేపట్టాలని చూస్తున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తప్పులకు పాల్పడిన అధికారులను సస్పెండ్ చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, ప్రజా క్షేత్రంలో తిరుగుతున్న చంద్రబాబుపై అవినీతి మరక అంటించే ప్రయత్నం చేస్తున్నారని, టీడీపీ శ్రేణులను నిర్వీర్యం చేయాలని తహతహలాడుతున్నారని, కానీ మరింత ఉత్సాహంతో పని చేసి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. తాండాలను పంచాయితీలుగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. గిరిజనులను అన్ని రకాలుగా ఆదుకున్నామని, వైకాపా సర్కారు మాత్రం ఓట్లు వేయించుకుని మరిచి పోయారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు దీక్షలో ఉన్న గిరిజన నాయకులకు జ్యూస్ ఇచ్చి విరమింపజేశారు.

## నీటి పంపకాలలో నష్టపోతున్న అనంతపురం జిల్లా

**మొదటిపేజి తరువాయి...** కనిపిస్తోంది కృష్ణా జలాలు ఇప్పటికే ఉమ్మడి రాష్ట్రానికి 811 టిఎంసిలు వాటిలో 299 తెలంగాఅకు పోతే మిగిలి వాటిని ఆంధ్రప్రదేశకు,ఈ నీళ్లు చాలక రాయలసీమ ఎప్పటికప్పుడు గొంతు ఎండిపోయే పరిస్థితి చూస్తున్నాం గోదవరి నుంచి డైవర్షల్లో పట్టిసీమ పోలవరం ద్వారా 40 టిఎంసిల నీళ్లఇస్తామని చెప్పినారు,నికర జలాలను ఈ రోజున బ్రిజేస్ ఆ కౌన్సిదానికి జల వివాధాల కమిటీకి భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం మరోక్కసారి రెండు రాష్ట్రల జల కేటాయింపులను పరిశీలింయే విధంగా ఇచ్చిన జీఓను రాయలసీమ ప్రత్యేకంగా అనంతపురం జిల్లా రైతులకు చావు దేబ్బగా ఉంది,ఇప్పటికే శ్రీశైలం నీటిని వివిధ కేటాయింపులు జరిగిన తర్వాతా అనంతపురం జిల్లా బ్యాక్ వాటర్‌తో ఆధారపడింది.కృష్ణా నుండి శ్రీశైలంకు నీళ్లు పోకపోతే దాదాపు అన్ని సాగునీటి ప్రాజెక్టులు వృథా అవుతాయి.పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు840 అడుగులు ఎత్తుకునీళ్ల రాకపోతే అక్కడి నుండి నీళ్లు రావు 817 నుంచి పాలమూరు,రంగారెడ్డి ఎత్తిపోతుల పథకం ప్రారంభం అవుతాది,కృష్ణ నీటిని రాయలసీమ అనంతపురం జిల్లాకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.వేలాధి టిఎంసిలు గోదావరి నీళ్లు ఆంధ్ర,తెలంగాణాలో వృథాగా పోతుంది.తెలంగాణా ప్రభుత్వం గోదవరి నీటిని కావలసినంత వాడుకోవచ్చు పోలవరం నుంచి వచ్చే 40 టిఎంసిల నీటిని రాయసీమ అనంతపురం జిల్లాకు కేటాయిస్తే కనీసం సంవత్సరానికి ఒక పంట అయినా రైతుకు అదుకుంటుంది.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడి నాలుగు సంవత్సరాల నుంచి హెచ్‌ఎల్‌సి కింద రైతు పంట పెట్టలేదు అంటే మీ యేక్క నీటి యజమాన్యం పద్ధతి మీ నీటి యేక్క సామర్థ్యం ప్రలకు అర్థమవుతుంది.ఈ రాష్ట్రానికి రావాల్సిన ఏ ఒక్క హక్కు కూడా లబ్ధిని చేకూర్చలేదు,నష్టపోయిన అనంతపురం జిల్లాను అదుకోవాలని ప్రస్తుత ప్రభుత్వంను కోరడమైనది.ఈ కార్యర్కమంలో జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతపరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు,నగర మైనార్టీ అధ్యక్షులు హనిగి శర్మాస్ వలీ,ఎంఎండి ఇమామ్ భాషా తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రసాయనాలు వద్దు..ప్రకృతి వ్యవసాయం ముద్దు

**మొదటిపేజి తరువాయి...**సాగు చేస్తున్నారన్న అంశంపై అధ్యయనం చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి, టేకులోడు గ్రామాల్లో సాగులో వున్న పంట పొలాలను ఐదు దేశాల వ్యవసాయ శాస్త్రవేత్తలు సందర్శించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో రైతులు నందీశ్వర, నరసింహప్పలు సాగుచేసిన వేరుశనగ, నవీన్ సాగుచేసిన పత్తి పంటను విదేశీ శాస్త్రవేత్తలు పరిశీలించారు. టేకులోడు, డికెపల్లిలోని కల్పవల్లి, మహేశ్వరి వ్యవసాయ అనుబంధ గ్రామ మహిళ రైతు సంఘాల వారు సమావేశమై వ్యవసాయ అనుభవంతో పాటు ప్రకృతి వ్యవసాయ సాగుకై జీవ, ఘన, ద్రవ, బీజు అమృతములను ఏ విధంగా తయారు చేసి అవలంబిస్తున్నారో విదేశీ శాస్త్రవేత్తలు అడిగి తెలుసుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ప్రతి నెలా 15/20 రోజులకు ఒకసారి స్ప్రేయింగ్ చేయడం ద్వారా ప్రధాన పంటలు 5 రకాలు వేయడం, జీవవైవిద్య పంటలు 20 రకాలు 5 శాతం విత్తనాలు వేసుకోవడం వల్ల వచ్చిన ఫలితాలు సాధించవచ్చని మహిళా రైతులు తెలిపారు. శెనిగల్, తూనీషియా, బినిన్, మెడగాస్కర్, రవాండా,జాంబియా,మాలాబీదేశాలనుండి వచ్చిన ప్రతినిధులు ఎఫ్ఎఒ నుండి అన్నెసోఫియా, సిఐఆర్ఎడి నుండి బ్రూనో, ఆర్‌వైఎస్ఎస్ - ఇవిసి విజయ్‌కుమార్, లక్ష్మానాయక్, ఈ కార్యక్రమంలో విదేశీ బృందం, స్టేట్ టీం, ఎస్ఆర్‌పి, మహిళా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన జగన్మోహన్‌రెడ్డి

**మొదటిపేజి తరువాయి...** ప్రజల సంక్షేమమే ఊపిరిగా బతికారని అలాంటి మహానేతను చెయ్యని నేరానికి పాలకులు కక్షపూరిత అరెస్టు చేసి జైలుకు పంపటం ద్వార ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందన్నారు. రాష్ట్రానికి జగన్ వైరస్ వీడి చంద్రన్న కాంతులు వెదజల్లాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ప్రత్యేక హోదా అంటూ అదిశగా చర్యలు లేవని ఇదేక్రమంలో నిరుద్యోగ యువతకు జాబ్‌క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకూ జాబ్‌క్యాలెండర్‌ను విడుదల చేయకపోవటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందన్నారు. అమరావతిని అభివృద్ధి చేయలేకనే మూడు రాజదానుల పేరుతో కాలయాపన చేసిన జన్మోహన్‌రెడ్డి అభివృద్ధిని గాలికొదిలాడని విమిర్శంచారు. రాష్ట్రంలో ఇసుక, లిక్కర్ మాఫియా బందాలు అధికం అయ్యాయని మద్యపాన నిషేదం అంటూ హామి గుప్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మద్యపానాన్ని నిషేదించకుండా ఇసుక, లిక్కర్ మాఫియాను పెంచిపోషిస్తుండటం దుర్మార్గం అన్నారు. మద్యపాన నిషేదం చేసే దమ్ము జగన్మోహన్‌రెడ్డికి ఉందా.. అంటూ ప్రశ్నించారు. విధ్యుత్ బిల్లులతో ప్రజల నడ్డి విరిస్తున్న జగన్మోహన్‌రెడ్డి 45 ఏళ్ళకే పెన్షన్ అని ప్రకటించి 60 ఏళ్ళు వచ్చినప్పటికీ పెన్షన్ మంజూరు చేసిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా పాలకులు తమ తప్పును తెలుసుకుని చంద్రబాబునాయుడును బేషరతుగా విడుదల చేయాలని లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పెరుమాళ్ళ జీవానందరెడ్డి హెచ్చరించారు. టిడిపి శ్రేణులు, పిజెఆర్ ట్రస్టు సభ్యులు, అభిమానులు పాల్గొనా న్నరు.

# పాతకేసుల్లో నిందితులపై గట్టి నిఘా వేయండి

**- 5 సబ్ డివిజన్ల పరిధిలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు**

**- అనంతపురం జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్**




కార్డెన్ సెర్చ్‌లో భాగంగా తనిఖీలు చేపడుతున్న పోలీసులు

**అనంతపురం, అక్టోబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి**

చురుకైన రౌడీషీటర్లు, పాత కేసుల్లో నిందితులు నేర పంథాను కొన సాగించకుండా గట్టి నిఘా వేయాలని జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆదేశించారు. జిల్లాలోని 5 డివిజన్ పరిధిలోని 42 పోలీసు స్టేషన్ల పరిధిలో పలు గ్రామాలలో పోలీసులు శనివారం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది బృందాలుగా వెళ్లి కార్డెన్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా 450 రౌడీషీటర్ల ఇళ్లు, సస్పెక్ట్ షీట్లుకు సంబంధించి 500 ఇళ్లు, పాత ఎక్సైజ్ కేసుల్లోని 200 మంది ఇళ్లల్లో తని ఖీలు చేపట్టారు. ఈ ఆపరేషన్‌లలో పోలీసులు పాత ఎక్సైజ్‌లోని నింది తులు, వాము దొడ్లు, తోటలు తదితర ప్రాంతాలలో క్షుణ్ణంగా తనికీలు చేశారు. కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ల అనంతరం పోలీసులు విజబుల్ పోలీసింగ్, గ్రామసభలు నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జోలికెళ్ల కుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. పాత పంథా కొన సాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగుల జోలికెళ్లితే చట్టంన తన పని తాను చేస్తుందని అన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు జరిపినా ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు అధిక వడ్డీల పేరున జలగల్లా పీడించే వడ్డీ వ్యాపారస్తులపై చర్యలు తీసుకుంటామని, మాయమాటలతో నమ్మించి చైన్ లింక్ మోసాలు, ఉద్యోగుల పేరున మోసాలకు పాల్పడే వారిపై జాగ్రత్తంగా ఉండాలన్నారు. మాదరద్రవ్యాలు జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. దిశయాప్, రోడ్డు ప్రమాదాలు, నియంత్రణ, డయల్-100, సిసి కెమెరాల ఏర్పాటు - ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. జిల్లాలో ఎక్కడైన అక్రమ కార్యకలాపాలు జరుగుతుంటే జిల్లా ఎస్పీ మొబైల్ నెంబరు 9440796800 నెంబరుకు చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

## మా గ్రంథాలయాన్ని సందర్శించండి

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



డిఐజి అమ్మిరెడ్డికి పుష్పగుచ్చాలు అందిస్తున్న దృశ్యం

డిఐజి అమ్మిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ యల్ ఉమా మోహన్‌రెడ్డి వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి యల్‌యం. మోహన్‌రెడ్డి జిల్లా పరిస్థితులతో పాటు గ్రంథాలయాలు జిల్లాలో ఎన్ని ఉన్నాయి. గ్రామీణ గ్రంథాలయాలు బుక్ డిపాజిట్ సెంటర్లు (బిడిసి)లు ఆన్‌లైన్ సోసియల్ మీడియ అధికమైంది. కదా గ్రంథాలయాలకు పాఠకులు బాగా వస్తున్నారా కామ్ టిట్యూవ్ బక్స్ చదవడానికి స్టూడెర్స్ వస్తున్నారా అని అనేక విషయాలు అడిగి తెలుసుకున్నారు. చైర్మన్ డిఐజిని చైర్మన్ మీరు ఒకసారి మా గ్రంథాలయాన్ని విజిట్ చేయండి అంటే ఏదైనా సర్పంచు ఉంటే పిలవండి తప్పకుండా వస్తాను అన్నారు. ఐఏఎస్ గ్రూప్-1, గ్రూప్-11 బుక్స్ త్వరలో తెప్పిస్తున్నాము. వస్తాయి మీరు లాంచిర్‌కు రండి అన్నా వెంటనే తప్పకుండా వస్తాను అన్నారు.

## కోళ్ల పెంపకంపై అవగాహన కార్యక్రమం



అవగాహన కల్పించిన దృశ్యం

**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో**

కృషి విజ్ఞాన కేంద్రం, రెడ్డిపల్లిలో శుక్రవారం కెవికె.దత్తత గ్రామాల (సిద్దరాచర్ల, గొల్లపల్లి, చిల్ల కొండాయిపల్లి, సోదనపల్లి, ఈస్ట్ నర్సాపురం, పోతురాజు కాలువ) రైతులకి పెరటి కోళ్ల పెంపకం, కోళ్లకి చిరుధాన్యాలతో దానా తయారీ మీద అవగాహన కల్పిస్తూ శిక్షణా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అతిథిగా డా.ఎస్ఎన్.మల్లేశ్వరి (ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కెవికె రెడ్డిపల్లి) మాట్లాడుతూ.. పెరటి కోళ్ల పెంపకంలో అధిక దిగుబడి పొందవచ్చు అని తెలియచేశారు. ప్రస్తుత కాలంలో వ్యవసాయంతోపాటు పశువైద్య కార్యక్రమాలులో భాగంగా పెరటి కోళ్ల పెంపకం, డైరీ యూనిట్ ఏర్పాటు, వీటిల్లో మెళుకువలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివిధ కార్యక్రమాల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలియజేశారు. డా.కె.మాధవి మాట్లాడుతూ.. రైతులకి కోళ్ల పెంపకంలో తీసుకోవాల్సిన తగిన జాగ్రత్తలు అలాగే మేపే పద్ధతులు గురించి తెలియజేస్తూ కోళ్ల మేత ధర తగ్గించుకోవడం కొరకు మనకు అందుబాటులో ఉన్న వివిధ చిరుధాన్యాలతో కోళ్ల మేత తయారీ గురించి తెలియజేశారు. పెరటి కోళ్ల పెంపకం నుంచి కూడా అదనపు ఆదాయం పొందవచ్చు అని వివరించారు. నాటు కోళ్ల మాంసం, గ్రుడ్ల ప్రాముఖ్యతను అలాగే పోషక విలువలను తెలియజేస్తూ హాజరైన రైతులందరికీ ఆసీల్ జాతి కోళ్లను (10సంఖ్య) అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కెవికె ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, పశువైద్య శాస్త్రి వేత్త, 25 మంది రైతులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే చంద్రబాబు నాయుడు అరెస్టు

**యాదవ సాధికార సమితి నియోజకవర్గ అధ్యక్షులు బిల్లా నాగరాజు,టిడిపి నాయకులు**



రిలే నిరాహార దీక్ష చేస్తున్న యాదవ సాదికార సమితి నాయకులు,టిడిపి నాయకులు

**అనంతపురం రూరల్,అక్టోబర్ 07ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడును రాజకీయ కక్షతోనే అక్రమంగా అరెస్టు చేసి జైలులో ఉంచడం జరిగిందని రాప్తాడు నియోజకవర్గ యాదవ సాధికార సమితి అధ్యక్షులు బిల్లా నాగరాజు,టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజినేయులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. శనివారం నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రాప్తాడు నియోజకవర్గం మండలం యాదవ సాధికార సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష కార్యక్రమం నిర్వహింమారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక గజదొంగ,అవినీతి పరుడైన సిఎం జగన్ నారా చంద్రబాబు నాయుడుని రాజకీయంగా ఎదుర్కోలేక రాజకీయ కక్షతోనే అక్రమంగా అరెస్టు చేయించి 28 రోజులుగా జైలులో ఉంచడం జరిగిందన్నారు.చంద్రబాబు నాయుడును విడుదల చేసే వరకు దశలవారిగా ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సాధికార సమితి నాయకులు, అనుబంద సంఘాల, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

**- ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి**



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపీపీ భోగాతి

**పామిడి, అక్టోబర్ 07 ప్రభాతవార్త**

ఆరోగ్యాంధ్రప్రదేశ్ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం లక్ష్యం అని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పేరొ న్నారు. మండల పరిదిలోని జి.కొట్టాల గ్రామంలో శనివారం జగ నన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్యాల పరరక్షణ కోసం జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి శ్రీకారం చుట్టారాని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ముఖ్యఉద్దేశ్యం అన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజల ఆర్థికాభివృద్దికి చేయూతనను అందిస్తూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారని అందువల్ల రాబోవు ఎన్నికల్లో వైసీపీని గెలిపించి ఆయనను మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ఎద్దులపల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్యశిభిరంలో వైద్యనిపుణులు డాక్టర్ మనీషా, డాక్టర్ సుధాకర్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ అనితకుమారి బృందం ప్రజలకు వైద్య సేవలను అందజేసి వారికి అవసరమైన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అప్పాజీరావు, జడ్పీటీసీ సభ్యురాలు లావ నూర్ శోభామధుసూదన్‌రెడ్డి, ఈఓఆర్‌డి శశికళ, పిహెచ్‌సి సిబ్బంది, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనారోగ్యంతో వైకాపా కార్యకర్త మృతి

**రాము మృతిదేహానికి నివాళ్ళుర్పించిన వడ్డే లింగమయ్య,వైకాపా నాయకులు.**

**అనంతపురం రూరల్,అక్టోబర్07ప్రభాతవార్త:**



మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న లింగమయ్య, వైకాపా నాయకులు.

అనంత రూరల్ మండలం అక్కంపల్లి గ్రామ పంచాయితీ ఎన్ఆర్‌కాలనీలో నివసించే హరిజన సుబ్బారాయుడు కుమారుడు వైకాపా కార్యకర్త అయిన రాము శుక్రవారం రాత్రి ఆనారోగ్యంతో మృతిచెందడంతో స్థానిక నాయకుల ద్వారా రాము మృతి చెందిన విషయంను తెలుసుకున్న రాప్తాడు నియోజకవర్గ కార్మిక విభ్యాగం అధ్యక్షులు వడ్డే లింగమయ్య, స్థానిక నాయకులతో కలసి రాము భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆధైర్యపడకండి మీకు వైఎస్సార్‌సిపి,అండగా ఉంటుందని భరోసా కల్పించి దహన సంస్కారాలకు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండి రవికుమార్ సచివాలయ కన్వీనర్ రమణ, తిప్పేనాయక్,సుంకన్న,సుధాకర్ పాల్గొన్నారు.

## అందరికి రక్ష... ఆరోగ్య సురక్ష....

**- అక్కంపల్లి సర్పంచ్ మల్లెల పుష్పావతి లింగమయ్య.**

**అనంతపురం రూరల్, అక్టోబర్07ప్రభాతవార్త:**



జగనన్న ఆరోగ్య సురక్షలో ఏర్పాటు చేసిన ఆహర పదార్థాలను పరిశీలిస్తున్న దృశ్యం.

రాష్ట్రంలోని ప్రజలందరికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అని అక్కంపల్లి గ్రామ సర్పంచ్ మల్లెల పుష్పావతి లింగమయ్య,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం అనంత రూరల్ మండలం అక్కంపల్లి గ్రామంలో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ మల్లెల పుష్పావతి లింగమయ్య, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి హజరైయ్యారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తోంది.ఇందులో భాగంగా ఇప్పకే ప్రభుత్వం ఎన్నో వి ప్ల వా త్మ క చర్యలు చేపట్టారు. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా కనీవినీ ఎ ర ు గ నీ రీ తి లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.మండల వ్యాప్తంగా ప్రతి ఇంటీకి వైద్య సిబ్బంది సందర్శించి బీపి,షుగర్,లాంటీ పరీక్షలు చేస్తూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందివడం జరుగుతుండడంతో ప్రజల నుంచి విశేష స్పందన వస్తు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యంపై ఇంత శ్రద్ద వహించలేదని జగనన్నకు రుణపడి ఉండాలన్నారు. ఈ క్యాంపులు 550 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారి అందరికి తగిన మందులు ప్రజలకు అందజేయడం జరిగిందని మండల వైద్యాధికారి మనోజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ కార్మిక విభాగం అధ్యక్షులు వడ్డే లింగమయ్య, మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున, ఈఓఆర్‌డీ మాధవి, కార్యదర్శి రామకృష్ణ,ఎంపిటిసి సంజీవ రాయుడు, ఈశ్వరయ్య, సచివాలయ కన్వీనర్లు,నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



ప్రజలకు మందులు అందజేస్తున్న సర్పంచ్,ఎంపిటిసి.డాక్టర్లు

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విద్య సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

**నార్పల రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



ఫర్టిలైజర్ షాపును ప్రారంభిస్తున్న సాంబశివారెడ్డి

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ ఎదురుగా భూ జననీ ఫైల్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో నా ఫెడ్ సహకారంతో నూతన ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్, సీడ్స్ షాపులను రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కూతలేరు బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలించి అక్కడ జరుగుతున్న పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గూగూడు గ్రామంలో వెలసిన శ్రీకుళా ్లయి స్వామి ఆలయం అభివృద్ధి కోసం మండల నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఎందరో ఎమ్మెల్యేలుగా ఎన్నికైనా గూగూడును అభివృద్ధి చేయడానికి ఆలోచన చేయలేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా దాదాపు 4 కోట్ల రూపాయలతో అంచనాలు వేస్తూ గ్రామ ప్రజలు, కుళ్లాయిస్వామి భక్తుల కలలను సాకారం చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. కుళ్లాయిస్వామి భక్తు సౌకర్యం కోసం అన్నదాన సత్రం, కళ్యాణమండపం, రోడ్డు విస్తరణ, భక్తులకు స్నానపు కొలనులు, వాహనాల పార్కింగ్ ప్రదేశము, కళ్యాణకట్ట పనుల అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డుమాజీచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంఎస్ఎంఇ రా ష్ట్ర డైరెక్టర్ నిట్టూరు రఘునాథరెడ్డి, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, వైసిపి సీనియర్ నాయులు మిద్దె కుళ్లాయప్ప, కుళ్లాయిస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ శివశంకర్‌రెడ్డి, పల్లె భాస్కర్‌రెడ్డి, మన్నిల శివయ్య, చికెన్ గోపాల్, భాస్కర్‌నాయుడు, మండల అధికారులు పాల్గొన్నారు.



బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలిస్తున్న నాయకులు

## పేదలకు శ్రీరామరక్ష జగనన్న ఆరోగ్య సురక్ష

**రాప్తాడు, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



వైద్య చికిత్సలు అందిస్తున్న దృశ్యం

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు శ్రీరామ రక్ష అని ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి అన్నారు. రాప్తాడు మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి. ఈ సందర్భంగా ఎంపిపి ప్రజలతో మమేకమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రజా స్పందనను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే మంచి సంకల్పంతో మన ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకువచ్చారని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వచ్చే ఎన్నికల్లో మరొక్కసారి మన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ముఖ్యమంత్రి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పసుపుల హేమావతి ఆది, మండల కన్వీనర్ జూటూరు శేఖర్, ఎంపిడిఓ సాల్మన్ రాజ్, ఎంపిటిసి లక్ష్మిదేవి, గొర్రెల సొసైటీ చైర్మన్ పసుపుల నరసింహ గౌడ్, రామచంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది, ఆశావర్కర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ అండర్-14, 17 బాయ్స్ అండ్ గర్ల్స్ ఎంపిక



బాస్కెట్‌బాల్‌కు ఎంపికైన క్రీడాకారులు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

67 ఎస్‌జిఎఫ్ అన్నమయ్య జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాలు టోర్నమెంట్‌కు శనివారం జరిగిన అనంతపురం ఆర్ట్స్ కాలేజీ జరిగిన బాస్కెట్ బాల్ అండర్-14 బాయ్స్ అలియాజ్ గర్ల్స్, అండర్-17 బాయ్స్ అండ్ గర్ల్స్, టీమ్, ఈ కార్యక్రమానికి స్కూల్ గేమ్స్ సెక్రటరీ సుగుణమ్మ, సమన్వయ కర్త ఎల్.నాగరాజు, పిఈటిపిడిలు గోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, ఈశ్వర్‌రెడ్డి, జి.నాగరాజు, కోటప్ప, ఓబులేసు మొదలగు వారు పాల్గొన్నారు.

## రైతులకు ఇతోదికంగా సేవలందించండి

**అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



గుగ్గిళ్ల జయకృష్ణారెడ్డి

రైతులకు ఇతోదికంగా సేవలు అందించి విరివిగా వితరణ చేస వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడాలని రాచానపల్లి సొసైటీ చైర్మన్ గుగ్గిళ్ల జయకృష్ణారెడ్డి సొసైటీ సిబ్బందికి సూచించారు. శనివారం సొసైటీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆయన సొసైటీలో జరుగుతున్న కార్యకలాపాలను సొసైటీ సిఇఒ శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులకు అందించిన రుణాల వసూళ్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సొసైటీ అభివృద్ధి కొరకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని సిబ్బందికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమలో సొసైటీ పాలకవర్గం సభ్యులు బొమ్మన ఆదినారాయణ, బి.ఆదినారాయణ, సిబ్బంది రుద్రయ్య, శ్రీనాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నాడు- నేడు పనుల్లో పెద్దమొత్తంలో ఫోర్జరీ....

నల్లగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



**తనకల్లు, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

మండల పరిధిలోని దిగువతొట్లపల్లి గ్రామానికి చెందిన నల్లగుట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో నాడు-నేడు పనుల బిల్లులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్, సుభాష్, మండల ఇంజనీరింగ్ అధికారి,సిఆర్‌పి వెంకటనారాయణ, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నివేధిత సంతకాలు ఫోర్జరీ చేసిందని విధ్యాశాఖ అధికారుల ఫిర్యాదుపై మండల అధికారులతో పాటు ఓడిసి ఎంఈఓ-2 రమణ విఛారణ చేయడం జరిగింది. వీటిపై నల్లగుట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డిని వివరణ కోరగా నేను జులై 5వ తదిన బదిలీపై ఈ పాఠశాలకు వచ్చాననీ, కానీ నాకు బాధ్యతలు అప్పగించడంలో ఇన్‌చార్జ్ హెచ్‌యం నివేధిత ఆలస్యం చేసిందని, నా అనుమతి లేకుండా, సెలవులు కూడా పెట్టకుండా పాఠశాల విధులకు కూడా సరిగా హాజరుకాలేదన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాడు-నేడు పనులపై బ్యాంక్ స్టేట్‌మెంట్ తీసుకోగా మాజీ హెచ్‌యం ఎం.నివేధిత బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రూ. 12లక్షలు డ్రా చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జూన్, జులై,ఆగష్టు ఈ మూడు నెలలోనే దాదాపు రూ. 8లక్షలు డ్రా చేసినట్లు స్టేట్‌మెంట్ ఆధారాలు ఉందన్నారు. అంతేకాకుండా కె. నరేష్ అనే అతని పేరు మీద మూడు దఫాలుగా రూ. 3.28లక్షల చెక్కులను ఇచ్చి నగదును విత్‌డ్రా చేసుకున్న విషయం బయటపడిందన్నారు. మండల అధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణమని మండల ప్రజలు వాపోతున్నారు. గతంలో కూడా మండలంలో కొన్ని పాఠశాలలో ఇదేవిధంగా జరిగినట్లు, ఎంపియూపి స్కూల్‌లో రెండు చెక్కులపైన ఫోర్జరీ సంతకాలు చేశారన్న ఆరోపణలు వచ్చినా వాటిని దాటివేసే ప్రయత్నాలు జరిగాయని, వీటిని కూడా నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నారని వీటిపై ఉన్నతాధికారులు పర్యవేక్షించి చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. గతంలో కూడా నల్లగుట్లపల్లి హైస్కూల్ ప్రదానపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఆదినారాయణ విద్యార్థినీ విధ్యార్థులకు నాణ్యమైన విధ్యను అందిస్తూ మంచి కార్యక్రమాలు నిర్వహిస్తుండేవారు. పాఠశాలకు కొంత మంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడంతో హెచ్‌యం ఆదినారాయణ చర్యలు తీసుకోవడంతో ఉపాధ్యాయులు ఓర్వలేక కక్ష్యసాధింపుతో హెచ్‌యం ఆదినారాయణపై విధ్యార్థుల తల్లిదండ్రులకు లేనిపోని అబద్దాలు చెప్పి, విధ్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు చేసి ఆయనపై ఫోక్సో కేసు కూడా విధించి జైలుకు పంపించే ప్రయత్నాలు చేశారు. ఈ పాఠశాలపై మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని ప్రజలు వాపోతున్నారు.

## అంధకారం నుంచి రాష్ట్రాన్ని కాపాడుదాం

**అనంతపురం అర్బన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



క్యాండిల్స్ వెలుగులో టిడిపి నేతలు, ప్రజలు

వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రం అంధకారంలోకి నెట్టివేయబడిందని, ఇప్పటికైనా ఈ అంధకారం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందామని టిడిపి మాజీ నగర అధ్యక్షులు కృష్ణకుమార్, చెక్కా నాగేంద్ర పిలుపునిచ్చారు. రాష్ట్ర టిడిపి ఆదేశాల మేరకు కాంతితో క్రాంతి అనే నినాదంతో శనివారం రాత్రి 7 గటల నుంచి 7:05 గంటల వరకు కమలానగర్‌లో కొవ్వొత్తుల నిరసన చేపట్టారు. ఈ వెలుగుతో వైసీపీ అనే చీకటిని తరిమికొట్టి మనలో మార్పే క్రాంతి అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సికిందర్, గోవింద, రాము, హరి, సుధీర్, విజయ్, రాధాకృష్ణ, శేఖర్, రంగనాథ్, కమలానగర్ శేఖర్, అశ్వర్థ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్‌రెడ్డి

**అనంతపురం సిటీ, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్‌రెడ్డిని నియమించారు. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు ఉత్తర్వులు అందించారు. 2011లో బిజెపిలో సాధారణ యువమోర్చ కార్యకర్తగా ప్రస్తానం ప్రారంభించిన అశోక్‌రెడ్డి, యువ మోర్చలో పలు పదవులు నిర్వహించి ప్రస్తుతం యువమోర్చ జిల్లా అధ్యక్షునిగాపని చేస్తున్నారు. పార్టీ పురోగతిపటిష్టత కోసం అశోక్‌రెడ్డి చేస్తున్న కృషిని గుర్తించిన పార్టీ నాయకత్వం చిన్న వయస్సులోనే జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి ఇంతటి కీలకమైన పదవి అందించిన పార్టీ రాష్ట్రనాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు అశోక్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఛలో అలంపూర్‌కు ఎంఆర్‌పిఎస్ నాయకులు

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 7 ప్రభాతవార్త**



అలంపూర్ కు బయలుదేరివెళ్ళిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాప అధ్యక్షులు మందక్రిష్ణమాదిగ ఏబిసిడి ఎస్సీ వర్గీకరణ కోసం అలంపూర్‌లో తలపెట్టిన పాదయాత్రకు మద్దతుగా ఎంఎస్సి జిల్లా అధ్యక్షులు బండారు కదిరెప్ప, బుక్కరాయ సముద్రం మండల ఎంఆర్ పిఎస్ నాయకులు రేకుల కుంట రామాంజినేయులు, బండారు శ్రీరాములు , శ్రీనివాసులు, ప్రసాద్ తదితిరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో బి హెల్తీ బి హ్యాపీ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం




ఎజిఎం సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

స్థానిక హౌసింగ్ బోర్డులో గల శ్రీ చైతన్య బాలికల రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో వైద్య అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎజిఎం సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి సర్వతో-ముఖాభివృద్ధి జరగాలంటే ఆరోగ్యంగా ఉండాలని సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువు సంధ్యలే కాకుండా తప్పనిసరిగా వ్యాయామం, యోగా శారీరక, మానసిక ఉల్లాసం కలిగించే కార్యక్రమాలు చేయాలన్నారు. వైద్య నిపుణులు డా.కె.వెంకట కార్తిక్ ఎండిఎస్ డా.ఎ.సంధ్య, ఎండిఎస్ మాట్లాడుతూ.. ఏ సౌండ్ బాడీ ఇన్ సౌండ్ మైండ్ అని వివరిస్తూ దంతసమస్యలు గురించి వివరిస్తూ చిన్నారులకు క్యావిటీస్, రూట్ కెనాల, క్లీప్, గమ్ ప్రాబ్లెమ్ గురించి పరీక్షలు నిర్వహించారు. బాల్యం చాల విలువైందని విద్యార్థులు పోలీసులు కలిగివున్న ఆహారం తీసుకోవాలని యోగసనాల ద్వారా మానసిక ఉల్లాసం పొందవచ్చునని వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించినట్లైతే రోగాలు దరిచేవని సూచించారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ సమీన ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ షమీనా, డీన్ సత్యనారా యణ, సి.ఇన్‌చార్జ్ చంద్రమోహన్, అకాడమిక్ కోఆర్డినేటర్ నాగభూషణం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నాలుగేళ్ల డిగ్రీ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో 2023-24 సంవత్సరానికి గాను నాలుగేళ్ల డిగ్రీ కోర్సులను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీ కోర్సుల్లో భాగంగా బిఏ చరిత్ర, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, స్పెషల్ ఇంగ్లీష్ కోర్సుల్లో చేరగోరే విద్యార్థులు కళాశాలలోని ఆయా విభాగాలను సంప్రదించి సోమవారం తమ పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. వీటితోపాటు బికాం జనరల్, బిఎస్సీలో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ కోర్సుల్లో కూడా అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు సోమవారం కళాశాలలోని ఆయా విభాగాల వద్ద సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని కళాశాలల విద్యార్థులు ఇందుకు అర్హులని చెప్పారు. 2020-21 విద్యా సంవత్సరంలో డిగ్రీలో చేరి 2023లో డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీలో చేరవచ్చని తెలిపారు. ఈ కోర్సుల్లో చేరిన వారికి కూడా స్కాలర్‌షిప్‌లు ఉంటాయన్నారు. నూతన విద్యా విధానం ప్రకారం నిర్వహిస్తున్న కోర్సుల్లో భాగంగా మొదటి సారి నాలుగేళ్ల కోర్సును నిర్వహిస్తున్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారు యూనివర్సిటీల్లో ఒక ఏడాదిపాటు చదివితే పేజీ కోర్సును పూర్తి చేయవచ్చు.

## పల్సర్ నూతన బైక్ ఆవిష్కరణ

**అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

నగరంలోని బెంగుళూరు - హైదరాబాద్ ప్రధాన రహదారిలో వున్న రిత్వీక బజాజ్ షోరూంలో నూతన పల్సర్ బైకు ఎన్ 150ని జిల్లా రవాణాశాఖాధికారి వీరరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను ధరించాలని, కారు ఇతర వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షోరూం మేనేజర్ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, బజాజ్ కంపెనీ జిఎం విజయ్‌కుమార్, మేనేజర్ పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 07-10-2023 PM 10:42 Page 1



# బాబు జీవితాంతం జైల్లోనే...ఎమ్మెల్యే కాపు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాపు

**రాయదుర్గం అక్టోబరు 7 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై ఉన్న కేసుల స్టేలు ఎత్తివేస్తే ఆయన జీవితకాలంల జైలు జీవితం గడపాల్సిఉందేనని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం ఆయన రాయదుర్గం పట్టణంలోని ఆర్అండ్‌బీ అథితి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో సాక్ష్యాలు లేవని తెదేపా వారు మాట్లాడడం విడ్డూరంగా ఉందని కాపు విమర్శించారు. ఆయన తరుపున వాదించడానికి ఢిల్లీ నుండి వచ్చిన న్యాయవాదులు సాంకేతికతను అడ్డ పెట్టుకును వాదిస్తున్నారేతప్పా చంద్ర బాబు నేరం చేయలేదని మాత్రం వాదించడంలేదని ఆయన వాపోయారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో అన్ని ఆదారాలు సేకరించిన తరువాతే చంద్రబాబును అరెస్టుచేశారని రూ.27 వేల కోట్లు తెదేపా ఖాతాకు జమైనట్లు తేలిందన్నారు. బాబు సతీమణి భువనేశ్వరి రూ.371 కోట్లు మాకు లెక్కకాదని మాట్లాడుతున్నారంటే ఇందోలని ఆంథర్యం ఏమిటని ఎమ్మెల్యే కాపు ప్రశ్నించారు. రాయదుర్గంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ని వైకాపాను తీవ్రంగా విమర్శిస్తున్నాడని విమర్శలు తగ్గించుకోకపోతే ఇబ్బందులు తప్పవని కాపు కాలవను హెచ్చరించిరు. చంద్రబాబునాయుడు, కాలవ శ్రీనివాసులు కోసం రాయదుర్గం నియోజకవర్గంలోని తెదేపా నాయకులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎమ్మెల్యే కాపు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైకాపా రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గౌని ఉపెర్రెడ్డి, హౌసింగ్ డైరెక్టర్ పాల శ్రీనివాసులు పలువురు వైకాపా శ్రేణులు పాల్గొన్నారు.

# మరోదఫా జగన్‌ను సిఎం చేసేందుకు పాటుపడాలి - ఎమ్మెల్యే వైవిఆర్



ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

జరగబోయే ఎన్నికల్లో 175కు 175 సీట్లు సాధించి మరోదఫా జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలను చైతన్యం చేయాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మార్కెట్‌యార్డు ప్రాంగణంలో శనివారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అన్న కార్యక్రమం పట్ల సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న మేరకు 98 శాతం అమలు చేశామన్నారు. నవరత్నాల్లో భాగంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానిదేనన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పలువురు ప్రభుత్వ పనితీరు, తదుపరి కార్యాచరణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షి, మార్కెట్‌యార్డుచైర్మన్ సునీలా యాదవ్, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్‌యాదవ్, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ మల్లయ్యయాదవ్, సచివాలయం కన్వీనర్లు సుభాష్‌రెడ్డి, రంగస్వామి, జిల్లా నాయకులు క్రషర్ మధుసూదన్‌రెడ్డి, సివి రంగారెడ్డి, బేడల వెంకట రాముడు, గురుప్రసాద్‌యాదవ్, జీపురమణ, షఫి, మున్సిపల్‌కౌన్సిలర్లు, మండల సర్పంచులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# ఓపెన్ సూట్ ద్వారా విద్యార్థులకు శుభదాయకం



ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి తదితరులు

**ధర్మవరం రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

పట్టణంలో చదువు విషయంలో కొన్ని అనివార్య కారణాల వలన మధ్యలో ఆపేసిన వారికి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియెట్ ఎంతగానో ఉపయోగపడు తుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వగృహంలో ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్మీడియెట్‌కు సంబంధించిన బ్యానర్స్‌ను ఏడి లాజర్ ఎంఈఓలు గోపాల్‌నాయక్, రాజేశ్వరి దేవిలతో ఎమ్మెల్యే కూడా ఆవిష్కరించారు. ఓపెన్ సూట్ ద్వారా ప్రభుత్వం ఒక అవకాశం కల్పించడం శుభదాయకం అన్నారు. ఉచితంగా బుక్స్ సెలవుల్లో తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి వాలెంటీర్ ఆయా గ్రామాలలో ఇటువంటి విద్యార్థులను గుర్తించి సచివాలయాల్లో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు చేపించవలసిందిగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ లాజర్, చాంద్ బాషాతోపాటు వివిధ ప్రైవేట్ స్కూల్లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టిడిపి నిరసనలతో వైసీపీ నాయకులకు భయం పట్టుకుంది

- ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ఉద్యమంతో అల్లాడిపోతున్నారు
- చంద్రబాబు అరెస్టు తర్వాత టిడిపి మరింత శక్తివంతమైంది
- మీరు పెట్టే కేసులను ప్రజల కోసం పని చేస్తున్నందుకు ఇచ్చిన మెడల్స్‌గా భావిస్తున్నాం
- రామగిరి నిరసన కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు
- దీక్షకు సంఘీభావం తెలిసిన గుండుమల తిప్పేస్వామి



కార్యక్రమంలో మాట్లాడుతున్న గుండుమల తిప్పేస్వామి

**రామగిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

ఒకటికాదు రెండు కాదు దాదాపు 25 రోజులుగా సాగుతున్న టీడీపీ ఉద్యమంతో వైసీపీ నాయకులకు భయం పట్టుకుందని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలంలో 25వ రోజు జరిగిన నిరసన దీక్షల్లో యాదవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యాదవ సాధికార సమితి ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా దీక్షలుచేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల శ్రీరామ్ యాదవులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకధాటిగా 25 రోజులు పాటు నిరసన కార్యక్రమాలు జరిగిన సందర్భాలు రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ చూడలేదన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు తరువాత కేవలం పార్టీ శ్రేణులే కాకుండా అన్ని వర్గాల వారు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. ముఖ్యంగా పార్టీ నాయకులు ఎక్కడ వెనక్కు తగ్గకుండా ప్రభుత్వానికి నిరసనలు హోరు అంటే ఏంటో చూపించారన్నారు. ఎప్పుడూ బయటికి రాని వారు కూడా చంద్రబాబుకు మద్దతుగా రోడ్లపైకి రావడం మాకు ఆశ్చర్యంగా కనిపించిందని శ్రీరామ్ అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో ఎలాంటి తప్పు చేయకున్నా ఆయన్ని అరెస్టు చేశారన్నారు. ఒక్క రామగిరి మండలంలోనే వందల సంఖ్యలో విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ కింద శిక్షణ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. 4 లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చినట్లు శ్రీరామ్ తెలిపారు. ఇలా మంచి చేసిన వ్యక్తిని జైలుకు పంపించారని రాష్ట్రంలో అన్ని వర్గాల వారిని ఇబ్బంది పెడుతూ నాశనం చేస్తున్న జగన్ మాత్రం బయట ఉన్నారు. ధర్మవరం రాప్తాడు లాంటి ప్రాంతాల్లో ముస్లింలు కురబలు లాంటి బలమైన సామాజిక వర్గాలు ఏకమై రోడ్లపైకి రావడంతో ఎమ్మెల్యేలకు వణుకు పుట్టుకుందన్నారు. తమ భవిష్యత్తు ఏంటో తెలియక సతమతమవుతున్నారని శ్రీరామ్ అన్నారు. రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఎంతో మంది



మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

చేసిన చంద్రబాబు జైలుకు వెళ్తే.. ఇక అనుక్షణం అవినీతి చేస్తూ ప్రజలకు ఇబ్బంది పెడుతున్న వైసీపీ నాయకులు ఎక్కడ ఉంటారో చూసుకోవాలన్న పవన్ కళ్యాణ వ్యాఖ్యలను శ్రీరామ్ ప్రస్తావించారు. వైసీపీనాయకుల పరిస్థితి రానున్న రోజుల్లో చాలా దయనీయంగా ఉండబోతోందని శ్రీరామ్ అన్నారు. యుద్ధంలో దేశం కోసం పని చేసిన వారికి మెడల్స్ ఎలాగా వస్తాయో.. ప్రజల కోసం కష్టపడే రాజకీయ నాయకులకు కూడా కేసులు అలా వస్తున్నాయని శ్రీరామ్ వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు ఇవాళ కోర్టులో న్యాయం జరగకపోవచ్చు కానీ రేపు కచ్చితంగా న్యాయం జరిగి తీరుతుందని అన్నారు. అప్పటి వరకు మన పోరాటాన్ని కొనసాగిద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు.

# జగన్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## - మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దృశ్యం

**అమరాపురం,అక్టోబర్ 7,ప్రభాతవార్త:**

మండల కేంద్రలోని వెలుగు సమావేశ భవనం నందు ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం పై స్థానిక వైకాపా నాయకులకు,ప్రజా ప్రతినిధులకు శిక్షణా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం నందు స్థానిక మండల వైసిపి కన్వీనర్ త్రిలోక్‌నాథ్ ఆధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమం నందు మండల అధ్యక్షులు ఈరన్న,వైస్ ఎంపిపి కృష్ణమూర్తి,జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, జేసిఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి,పిఎసిఎస్ అధ్యక్షుడు చిక్కన్న తదితరులు పాల్గొన్నారు.అనంతరం సభనుఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్‌తిప్పేస్వామి మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకుకావాలంటే ఈ కార్యక్రమంపైన గడప గడపకు తీసుకెళ్లాలని ఆయనసూచించారు.ముక్యంగా స్థానిక ప్రజాప్రతి నిధులు,సచివాలయ కన్వీనర్లు,గృహసారధులు, వాలంటీర్లు దీనిపై పూర్తిగా అవగాహన కల్పించడానికి మండలస్థాయి నాయకులు ప్రజాప్రతినిధులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మడకశిర నియోజకవర్గంలో వైసిపి జండా ఎగురవేయడానికి ప్రతిఒక్కరూ కృషి చేసి,జగన్మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిగా చేయడానికి సిద్ధంగాఉండాలన్నారు.ప్రస్తుతం అసమ్మతితో ఉన్న నాయకులతో కూడా సంప్రదించి వారిని పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనే విధంగా చేపట్టాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని జగన్ ప్రవేశ పేట్టారన్నారు.ఈ నెల ఆఖరిలో గాని నవంబర్ మొదటి వారంలో గాని అమరాపురం చెరువుకు హంద్రీనీరు రావడంఖాయం అన్నారు.అదేవిధంగా మడకశిర నియోజకవర్గం లో ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు ఈ నెల 9వ తేదిన ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనడానికి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రసాద్,తిప్పేస్వామి,అంబరీష్ బాబు,రాజు,శివరం మంజునాథ్, సదానం దగౌడ్, వలస సర్పంచ్ హితేంద్ర,మండల అగ్రి అడ్వైజరీ కమిటీ అధ్యక్షుడు నాగేంద్ర,డీలర్ల సంఘం అధ్యక్షుడు శివకుమార్,ఆలదపల్లి తిప్పేస్వామి, బసవనపల్లి సర్పంచ్ నరసింహమూర్తి,శివలింగప్ప,హేమావతి జేసిఎస్ కన్వీనర్ రంగనాథ్,ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నందు స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యంత ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించాలి

## - వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్‌లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమీషనర్లు, మెడికల్ ఆఫీసర్లు, ప్రో గ్రాం ఆఫీసర్లు, డాక్టర్లు, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌సిలతో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌తో కలిసి వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో చిన్నపాటి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టి మరింత ప్రభావంతంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రతి రోజు 28 నుండి 32 క్యాంపుల వరకు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 131 క్యాంపులు నిర్వహించడం జరిగిందన్నారు. క్యాంపులో ట్యాగ్స్,ఫోల్డర్స్, మందులు, మెడికల్‌కిట్లు, మెడిసిన్,డాక్టర్లు అందుబాటులో వుంచేలా చూసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డేటా ఎంట్రీ ఆదివారం లోగా పూర్తి చేయాలన్నారు.

**నాణ్యతగా ఇంటింటి క్యాంపెయిన్ చేయాలి :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద ఇంటింటి సర్వే నాణ్యతగా చేపట్టాలన్నారు. గ్రామంలో క్యాంపు నిర్వహించే రెండు రోజులు ముందుగానే వంద శాతం సర్వే పూర్తి చేయాలన్నారు. ఇంటింటికి వెళ్లినప్పుడు ఎవరికి అవసరమో వారికి టోకెన్లు ఇవ్వడం, టెస్టులు నిర్వహించడం చేయాలన్నారు. క్యాంపులో కంటి వెలుగుకు సంబందించి చాలా క్యాటరాగ్ కేసులు వస్తున్నాయని, ఎక్కువగా జిజిహెచ్‌కు రెఫర్ చేయకుండా సంబంధిత ఏరియా ఆసుపత్రిలో క్యాటరాగ్ ఆపరేషన్ సౌకర్యం వుంటే అక్కడికి వారిని రెఫర్ చేసేలా చూడాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ద్వితీయ శ్రేణి అధికారులతో కలిసి టీంలుగా వెళ్లి మానిటరింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# నిప్పుకు చెద పట్టదు అన్నది ఎంత నిజమో చంద్రబాబునాయుడు తప్పు చెయ్యడు అన్నది అంతే నిజం


- శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారథి
- 25వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష



మాట్లాడుతున్న బికె.పార్థసారధి

**పెనుకొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

నిప్పుకు చెద పట్టదు అన్నది ఎంత నిజమో చంద్రబాబునాయుడు తప్పు చేయడు అనేది అంతే నిజం తెలుసుకో జగన్‌మోహన్‌రెడ్డి అంటూ శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి మండి పడ్డారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా బికె.ఆధ్వర్యంలో 25వ రోజు వడ్డెర, సగర (ఉప్పర) సాధికార కమిటీ సభ్యులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా బికె.మాట్లాడుతూ.. నీతిమంతుడైన చంద్రబాబుని అక్రమ కేసులో జైల్లో పెట్టడం బాధాకరమన్నారు. ఈ దుశ్చర్య వలన మేం బయట ఉన్న జైల్లోనే ఉన్నట్టు ఉందని తెలిపారు. రాష్ట్రంలో పూర్తిగా ప్రజాస్వామ్యం మంటల్లో కలిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ వడ్డెర, సగర సభ్యులు, మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



దీక్ష విరమిస్తున్న బికె తదితరులు

# వైకాపా వీడి తెదేపాలో చేరారు...కాలవ





తెదేపా కండవ వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి కాలవ , తెదేపాలో చేరిన వైకాపా శ్రేణులు

**డి.హిరేహాళ్ అక్టోబరు 7 ప్రభాతవార్త**

వైకాపా శ్రేణులు ఆ పార్టీని వీడి మాజీ మంత్రి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు సమక్షంలో తెదేపా కండవ వేసుకున్నారు. శనివారం రాయదుర్గం పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహంవద్ద మేము సైతం బాబు కోసం తెదేపా రెడ్డు, లింగాయతులు సామాజకవర్గం చేపట్టిన కార్యక్రమంలో వారు తెదేపాలో చేరారు. డి.హిరేహాళ్ మండల తెదేపా కన్వీనర్ హనుమంతరెడ్డి చేయూతతో డి.హిరేహాళ్ మండలం గొడిసెలపల్లి గ్రామానికి చెందిన వైకాపా వార్డు సభ్యులు బ్రంహానందరెడ్డి, ఆంజనేయులు, వంద్రప్ప, యల్లప్ప, పెద్దవన్నూరుప్ప, చిన్నవన్నూరప్ప, యల్లప్ప, వంద్రయ్య, గంగయ్య, హనుమంతరెడ్డి తదితరులు వైకాపా కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ మొండి మల్లికార్జున, మండల తెదేపా నాయకులు పెద్దమడి వెంకటరెడ్డి, పి.మోహన్‌రెడ్డి, అంగడి రాజశేఖర్, న్యాయవాది మొండి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే ర్యాగింగ్ నిర్మూలన

## జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్





సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అన్బురాజన్ ,సమావేశానికి హాజరైన విద్యార్థులు, సిబ్బంది

**అనంతపురం, అక్టోబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురంలోని సెంట్రల్ హాల్లో ర్యాగింగ్ నిరోధక అవగాహన శిబిరాన్ని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టరు మాణిక్యరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ అన్బురాజన్, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ దీన, పర్మినెంట్ లోక్ అదాలత్ ఛైర్మన్, రిటైర్డ్ జడ్జి శ్రీనివాసరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరిచయ కార్యక్రమంగా ప్రారంభమైన ర్యాగింగ్ నేడు రాక్షస క్రీడగా మారడం సిగ్గు చేటన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురంలో ర్యాగింగ్ కేసులు నమోదు కాకపోవడం ఇక్కడ ప్రిన్సిపాల్, యాంటీ ర్యాగింగ్ కమిటీ తీసుకున్న కఠిన నిర్ణయాల చర్యలేనని అన్నారు. మంచి నడవడికతో స్ఫూర్తిదాయకంగా తమ వైద్య వృత్తిని నిర్వహించుకోవాలని అన్నాడు. ఎవరి ప్రోద్బలంతోను తమరు ర్యాగింగ్‌కు పాల్పడవద్దని, జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఒక వేళ ఎవరైన ర్యాగింగ్ చేస్తే ఉంటే కఠిన శిక్షల గురించి వివరించారు. సీనియర్ సివిల్ జడ్జి దీన మాట్లాడుతూ కులం పేరుతో మతం పేరుతో ధనిక పేద భావంతో గాని, చూపులతో గాని, చేష్టలతో గాని ఒక మనిషిని బాధ పెడితే అది ర్యాగింగ్ కింద పరిగణిస్తారని అన్నారు. అన్ని ఉన్నత విశ్వవిద్యాలయంలో దీనిపై కఠిన శిక్షలు అమలు పరచాలన్నారు. సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆచార్య వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి రోజూ లేడిస్ హాస్టల్, జెంట్స్ హాస్టల్లో ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేస్తుంటారని అన్నారు. అందుకే ఈ కళాశాలలో ర్యాగింగ్‌ను నిర్మూలించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, అనంతపురం డీఎస్పీ ప్రసాదరెడ్డి, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టరు ఆరేపల్లి శ్రీదేవి, సోనియా, బి.ఆర్.శ్యాంప్రసాద్, ప్రొఫెషర్లు షంషాద్‌బేగం, సంధ్య, దుర్గ, శంకర్, సరళ, ఉమామహేశ్వరరావు, శాంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో జిల్లా జడ్జి



జిల్లా జడ్జిని ఆశీర్వదిస్తున్న ఆలయ అర్చకులు

**కదిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని శనివారం జిల్లా జడ్జి శ్రీనివాసులు సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా జడ్జికి ఆలయ తూర్పు రాజగోపురం వద్ద అర్చకులు, కమిటీ చైర్మన్, ఈఓ పూర్ణకుంభంతో ఆహ్వానిస్తూ స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం జిల్లా జడ్జికి స్వామి వారి చిత్రపటం అందజేసి శేషవస్త్రములతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, కమిటీ చైర్మన్ గోపాలకృష్ణ, ఈఓ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటిసిలకు ప్రోటోకాల్‌లో ప్రాధాన్యత కల్పించండి

## - అధికారులకు జడ్పీ చైర్మన్ ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం సిటీ, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

జిల్లాలోని మండలాల పరిధిల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో జడ్పీటిసిలకు ప్రోటోకాల్ పాటించాలని అధికారులకు జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ ఆదేశించారు. జడ్పీ కార్యాలయంలోని జడ్పీ చైర్మన్ ఛాంబర్‌లో స్త్రీ సంక్షేమం స్థాయి సంఘం సమావేశాన్ని శనివారం నిర్వహించారు. బెలుగుప్ప జడ్పీటిసి మమత అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్త్రీ సంక్షేమ శాఖలకు సంబంధించిన ప్రగతిని అధికారుల నుంచి జడ్పీ చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లు నాణ్యమైనవి, లబ్ధిదారులకి అందేలా చూడాలని అధికారులను జడ్పీ చైర్మన్ ఆదేశించారు. జిల్లాలో నూతన అంగన్‌వాడీ భవనాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ సీఈఓ లలితాభాయితోపాటు పలువురు జడ్పీటిసిలు పాల్గొన్నారు.

# పప్పుశనగను రైతులు సద్వినియోగం చేసుకోవాలి - ఎమ్మెల్యే



పప్పుశనగను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

ప్రభుత్వం సబ్సిడీతో పంపిణీ చేస్తున్న పప్పుశనగను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని చిన్నపొలమడ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో సబ్సిడీ పప్పుశనగ పంపిణీని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే రైతులకు సబ్సిడీపై పప్పుశనగ పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. కావాల్సిన రైతులు పప్పుశనగను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఆర్‌బికె సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.